18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 24 డిసెంబర్ 2024
పేజీలు : 13

## తాండూరు సబ్-కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### - లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇద్దరు అధికారులు



**తాండూరు మేజర్ న్యూస్(డిసెంబర్ 23):** వికారాబాద్ జిల్లా తాండూరు సబ్-కలెక్టర్ కార్యాలయంపై సోమవారం నాడు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో లంచం తీసుకుంటున్న ఇద్దరు అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకు న్నారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న ఏవో దానయ్య మరియు సీనియర్ అస్సిస్టెంట్ మనిక్ రావు లు పట్టుబడ్డారు. మిగతా 3లో

# అయ్యో... ఎంతకష్టమొచ్చింది తల్లీ

- మరుగుదొడ్డిలో నివాసంపై ఎమ్మెల్యే ఆవేదన
- ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 23) :** అర్హులైన ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, లబ్ధిదారులను గుర్తించేందుకు క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకంగా కొనసాగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో బన్సిలాల్‌తో కలసి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి స్వయంగా ఇల్లు లేని నిరుపేదలనను కలిశారు. ఈ క్రమంలో కమ్మదనం గ్రామంలో సుజాత అనే మహిళ ఉండేందుకు ఇల్లు లేకపోవడంతో మరుగుదొడ్డిలో నివసిస్తుందని తెలుసుకున్న ఎమ్మెల్యే చలించిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకునే పనిలో ఉన్న గత పాలకులకు పేదల కష్టాలు కనిపించలేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే ఉన్నాయని పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఏ ఒక్క పేదవారికి ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. మిగతా 2లో

## కమిషనర్ స్వామి నాయక్

# ఉన్నట్టా...? లేనట్టా....?

- అక్రమ కట్టడాలపై కమిషనర్ నో యాక్షన్
- పురపాలక సంఘం కార్యాలయం పరిధిలో అక్రమ నిర్మాణాలు
- చైర్మన్ భర్త శ్రీనివాస్ రెడ్డికి వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు






**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) :** గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాల్సిన పురపాల సంఘం కమిషనర్ స్వామి నాయక్ ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారా...? లేక పురపాలక సంఘం చైర్మన్ మద్దుల లక్ష్మి భర్త శ్రీనివాస్ రెడ్డికి వత్తాసు పలుకుతున్నారా...! మిగతా 3లో

## పిరమిడ్‌లో మూడోరోజుకు

# ధ్యాన మహాయాగం



కడ్తాల్ , మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని కైలాస్‌పురి మహేశ్వర మహాపిరమిడ్‌లో ఈనెల 21న ప్రారంభమైన పత్రిజీ ధ్యాన మహాయాగం కార్యక్రమం మడోరోజుకు చేరింది.

# రోడ్డు పనులను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు23): మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గేటు నుండి మహేశ్వరం వరకు ఆర్, బి రోడ్డు పనులను గత ప్రభుత్వం ద్వారా సుమారు 14 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఎన్నికల కంటే ముందే రోడ్డు విస్తరణ పనులను ప్రతిష్ఠాత్మకంగా సబితాఇంద్రారెడ్డి ప్రారంభించగా , కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనివార్యకారనాల వల్ల విస్తరణ పనులు పూర్తిగా అటకెక్కడంతో తుమ్మతురు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నరని తెలిసి సబితా ఇంద్రారెడ్డి చొరవతీసుకొని అధికారులను కాంట్రాక్టర్లను వత్తిడి చేయడంతో 8 నెలలక్రితం కొంత మేర దాదాపు 30% పనులు చెయ్యడం జరిగింది.సంవత్సరాలు గడుస్తున్నా మిగితా 70% పనులు ఇప్పటికి మొదలు పెట్టక పోవడంతో రోడ్డు పనులను ఎంతవరకు జరిగిందని సబితాఇంద్రారెడ్డి పరిశీలించారు. రోడ్డు కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షలో త్వరగా పనులు పూర్తిచేయాలని సూచించారు.,అలాగే రోడ్డు ఎత్తు పెరగడంతో మోహబ్బాత్ నగర్ కు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారిందని అక్కడ 60 ఫీట్ల దూరంనుండి ర్యాంపు తీసుకోవాలని మాజీ మంత్రి, శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కాంట్రాక్టర్లు వారంలో పనులు మొదలు పెడతామని త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు.అనంతరం తుమ్మలూర్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శైలజారెడ్డి, కార్యదర్శి, అలివేలు నాయకులు పోతర్ల అంబయ్యయాదవ్, చంద్రయ్య, నవీన్,వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీహరి పాండు తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి శంఖుస్థాపన







కడ్తాల్ , మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): కడ్తాల్ మండలం మక్తమాధారం నుండి నాగిరెడ్డిపల్లి వరకు సుమారు 1.5 కొలోమీటర్ బిటి రోడ్డు నిర్మాణానికి సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు, మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మాముదిరాజ్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులతో కలిసి కోటి 20లక్షల రూపాయలతో నిర్మి ంచనున్న బిటిరోడ్డు నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే కృషిని ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీత కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 23): ప్రజా భవనంలో శ్రీ గాయత్రి స్కూల్ వార్షికోత్సవ, క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేషన్ మేయర్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 23వ డివిజన్ బడంగ్పేట్ ప్రజా భవన్ లో శ్రీ గాయత్రి స్కూల్ యజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ గాయత్రీ స్కూల్ వార్షికోత్సవం, క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...స్కూల్ విద్యార్థులు చేసిన విన్యాసాలను అందరిని ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్ద భావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, ఎదుళ్ల ప్రతాపరెడ్డి, నయనా చారి, రంజిత్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడపడమే మా లక్ష్యం

## మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(డిసెంబర్ 23): మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడపడమే తమ లక్ష్యమని తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో 4 కోట్ల 10 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామని, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. అనంతరం వార్డులలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు కాకుమాను సునీల్, నక్క శివలింగం గౌడ్, నారని కవిత శేఖర్ గౌడ్, బొక్కా రవీందర్ రెడ్డి, నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, విజయానంద్ రెడ్డి, రాగ్య నాయక్, వెంకట్ రావు, దూదిమెట్ల వెంకటేశ్ యాదవ్, హనుమంతు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిరమిడ్‌లో మూడోరోజుకు ధ్యాన మహాయాగం



***మొదటిపేజీ తరువాయి...*** ధ్యాన సంబురాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్‌లో ఆనంద్, పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ కార్పొలు విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ పిరమిడ్ మాస్టర్ రాము, క్వాంటమ్ లైఫ్ యూనివర్శిటీ పవన్, గురుస్థాన్ వ్యవస్థాపకులు పేరం నాగేంద్రలు పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత దురలవాట్లకు బానిస అవుతుండడం, చిన్న సమస్యలకే ఆత్మహత్యలకు పాల్పడుతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేసారు. భవిష్యత్తులో యువత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే విధంగా బ్రహ్మర్షి సుభాష్ పత్రిజీతో తమకున్న ధ్యాన అనుభావాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ధ్యానులు, సందర్శకులు, పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యో... ఎంతకష్టమొచ్చింది తల్లీ



***మొదటిపేజీ తరువాయి...*** ప్రభుత్వ పథకాల కోసం మధ్యవర్తుల అవసరం లేదని నేరుగా అధికారులే మీ దగ్గరకు వచ్చి పూర్తి సమాచారం తీసుకుంటారన్నారు. పేద ప్రజలకు అందరికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫరూక్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గండ్రాతి బాల్‌రాజ్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, కౌన్సిలర్ సర్వర్ పాషా, బచ్చలి నరేష్, మురళి మోహన్ (అప్పి), సంగెం ఇబ్రాహిం తదితరులు పాల్గొన్నారు.

విద్యుతాధికారులతో సమావేశం ..సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని, మెటిరియల్ కు సంబందించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్బంగా నియోజకవర్గ వ్యాప్తంగా 136 మంది సిబ్బంది అవసరం ఉండగా కేవలం 52 మంది మాత్రమే ఉన్నారని ఎమ్మెల్యే కు అదికారులు తెలపగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, విద్యుత్ శాఖ డిఈ శ్యాంసుందర్ రెడ్డి, షాద్‌నగర్ ఏడి సత్యనారాయణ , కొత్తూరు ఏడి రవీందర్ , ఏఈలు రమేశ్ గౌడ్, శ్రీదర్, ఈశ్వర్, వినోద్, షణ్ముఖ్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 23):మంగళవారం నాడు లెనిన్ నగర్ పరిధిలో 11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఆపరేషన్ లెనిన్ నగర్ ఎం వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉండని ప్రాంతాలు వైయస్సార్ కాలనీ పేస్ 2, జయశంకర్ కాలనీ, విశాఖ నగర్ ఫేస్ 1 2 3 4, మారుతీ నగర్, మారుతీ నగర్ ఫేస్ 2, వెంకటేశ్వర హిల్స్ కాలనీ, హనుమాన్ నగర్, శ్రీ సాయి హోమ్స్, మధురానగర్, ఏఆర్సిఆర్ కాలనీ, శ్రీహిల్స్ కాలనీ, న్యూ తిరుమల నగర్లలో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు. ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు ఈ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని వెంకటయ్య తెలిపారు.

# రైతు అభివృద్ధితోనే దేశాభివృద్ధి

## – ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): రైతు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆమనగల్లు , కడ్తాల్ మండలాల సింగిల్‌విండో చైర్మన్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్త అభిప్రాయపడ్డారు. సోమవారం ఆమనగల్లు సింగిల్‌విండో కార్యాలయం వద్ద పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్యతో కలిసి అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులచే కేక్‌కట్ చేయించి పంచిపెట్టారు. అనంతరం రైతులను శాలువలు పూలమాలతో గంప వెంకటేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే బీద రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి చేయూత అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా వ్యవహరించి వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు ద్వారా పంటల పెట్టుబడి సాయం, ఐదు లక్షల ఇన్సూరెన్స్, రుణమాఫీ అందించిన ఘనత గత ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. అదేవిధంగా సింగిల్ విండోల ద్వారా రైతన్నలకు సబ్సిడీపై రుణాలు అందించి ఆదుకోవడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శ్రీపాల్, ధోల్యానాయక్, వెంకటేష్, నాయకులు, రైతులు యాదయ్య, జంగయ్య, గన్యా, రూప్‌సింగ్, రాజేష్, యాదమ్మ, రాములమ్మ, సీఈఓ దేవేందర్, సిబ్బంది మహేష్, సురేష్, అల్లాజి తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంలో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### – ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా అంకితభావంతో పనిచేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా దుడ్డు కృష్ణయాదవ్ ఇటీవలే ఎంపికైన నేపథ్యంలో సోమవారం ఆయనను టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలందరినీ కలుపుకుని పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, జంతుక రాజు, తోట శ్రీను, పాతకోట రాజు, కొండల్ రెడ్డి తదితరులున్నారు.

## కమిషనర్ స్వామి నాయక్ ఉన్నట్టా ..? లేనట్టా ...?

**మొదటిపేజీ తరువాయి...** అనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇందుకు గుండ్లపోచంపల్లి పురపాలక పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడమే ఇందుకు ప్రధాన నిదర్శనమని జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుండ్లపోచంపల్లి పురపాల సంఘం పరిధిలో కళ్ళ ముందే అక్రమ కట్టడాలు వెలుస్తున్నా పట్టించుకునే అధికారి కరువయ్యారు. పురపాలక సంఘం కార్యాలయంకు కూత వేటు దూరంలో చేపడుతున్న అక్రమ కట్టడాలు పురపాలక సంఘం చైర్మన్ భర్త మద్దుల శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన వ్యక్తులు కావడంతో వారు చేపట్టిన అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అదే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఒక కౌన్సిలర్ భర్త అయోధ్య చౌరస్తా వద్ద గల రెండు నెలల క్రితం నిర్మించిన చిన్న మొబైల్ దుకాణం విషయంలో చైర్మన్ భర్త, కమిషనర్ స్వామి నాయక్ అత్యుత్సాహం ప్రదర్శించినట్లు తెలిసింది. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కార్యాలయంకు కూత వేటు దూరంలో పురపాలక సంఘం కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా షెడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. పురపాలక సంఘం పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన ముందుగా పురపాలక సంఘం అనుమతులు పొందిన తర్వాతనే నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు సాగుతున్నాయి. గుండ్లపోచంపల్లి నుంచి అయోధ్యకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఈ నిర్మాణం సాగుతుంది. ప్రతిరోజు పురపాలక సంఘం అధికారులు ఈ రహదారి మీదనే నిత్యం రాకపోకలను సాగిస్తారు. ప్రతిరోజు ఈ అక్రమ నిర్మాణాన్ని చూసుకుంటూ వెళ్తున్నారే తప్ప అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తున్నారు అంటూ అడిగే వారు లేకుండా పోయారు. అక్రమ నిర్మాణం వల్ల పురపాలక సంఘం ఆదాయానికి గండి పడుతున్న కమిషనర్ చూస్తూ ఉండిపోతున్నారే తప్ప అక్రమ నిర్మాణం జోలికి మాత్రం వెళ్లడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు గుండ్లపోచంపల్లికి పురపాలక సంఘం కమిషనర్ స్వామి నాయక్ ఉన్నట్లా...? లేనట్లా...? అనే అనుమానాలు కలుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## తాండూరు సబ్-కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

*మొదటిపేజీ తరువాయి...* కొడంగల్ నియోజకవర్గం దుద్యాల గ్రామానికి చెందిన ఆరు ఎకరాల 26 గుంటల భూమికి సంబంధించి తమకు ఫేవర్ చేయడానికి ఒక వ్యక్తి నుంచి ఐదు లక్షలు డిమాండ్ చేశారు.దింతో భాదితులు ఫిర్యాదు చేయడంతో ఏసీబీ అధికారులు దాడులు చేసి లంచం తీసుకుంటుండగా ఇద్దరు అధికారులను పట్టుకున్నారు.ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసి ఏసీబీ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

## బీజేపీ సీనియర్ నేత మల్లేపల్లి సత్యనారాయణను త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఆత్మీయ పలకరింపు



కీసర,మేజర్ న్యూస్( డిసెంబర్, 23):త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి సోమవారం రోజున నాగారంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ నాయకులు మల్లేపల్లి సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ ఇన్చార్జ్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి లు ఆయనతో కలిసి పాల్గొన్నారు. గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మల్లేపల్లి సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఆయన పార్టీకి చేసిన సేవలను ప్రశంసిస్తూ, వ్యక్తిగత మరియు సామాజిక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాచరణ, భవిష్యత్ లక్ష్యాలపై స్నేహపూ ర్వక చర్చలు జరిగాయి.గవర్నర్ మాట్లాడుతూ... "బీజేపీ సీనియర్ నాయకుల కృషి పార్టీకి ప్రేరణగా నిలుస్తోంది. వారి అనుభవం పార్టీ బలానికి మరియు సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రతి కార్యకర్త సమిష్టి కృషితో దేశంలో బలమైన మార్పు సాధించాలి," అని గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్,తిరువెంగల లక్ష్మీ వేణుగోపాల్,అన్నం రాజు సుమిత్ర సురేష్, సీనియర్ నాయకులు బైరెడ్డి మల్లారెడ్డి,మర్రి మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రామక్క పేట రవీందర్ రెడ్డి,మామిడి జంగారెడ్డి, మహిళా నాయకులు జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.ఇతర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గవర్నర్ ని స్వాగతించి, తన అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశం స్థానిక బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది.



# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- తోటకూర వజ్రేష్ యాదవ్
- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేతలు




సమావేశంలో మాట్లాడుతున్న వజ్రేష్ యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ డిసెంబర్ 23): అంబేద్కర్‌ను అవమానపరిచినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని డిమాండ్ చేసింది. సోమవారం తూంకుంటలోని జిల్లా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కేవలం అవమానకరమైనవే కాదు, రాజ్యాంగ విలువలపై దాడి చేయడమే. ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసి, తగిన చర్యలు తీసుకోవాలి. రాహుల్ గాంధీపై చేసినట్లుగా అమిత్ షాపై కూడా కేసు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు. మలిపెద్ది సుధీర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై, లౌకికవాదంపై దాడి చేస్తోంది. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే పదవి నుంచి తొలగించాలి అని పేర్కొన్నారు.సినిమా థియేటర్‌లో ఓ మహిళ మరణించిన ఘటనపై అల్లు అర్జున్ స్పందించకపోవడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఆ సంఘటనపై బాధ్యత లేకుండా వ్యవహరించిన అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని నేతలు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ (మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్), వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ కుమార్ గౌడ్ (మేడ్చల్ నియోజకవర్గ ఏ, బి బ్లాక్ అధ్యక్షులు), భీమిడి జైపాల్ రెడ్డి (తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు), వై. శంకర్ గౌడ్ (శామీర్‌పేట్ మండల అధ్యక్షుడు), తుంగతుర్తి రవి (పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు), శ్రీనివాస్ రెడ్డి (మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు), ముప్పు రామ రావు (దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు), సాయిపేట శ్రీనివాస్ (గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు), సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు), కర్రె రాజేష్ (ఘట్కేసర్ మండల అధ్యక్షుడు), మామిడ్ల ముత్యాలు యాదవ్ (ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు), ఈగ శ్వేత,పాండల యాదగిరి గౌడ్,తదితరులు. కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీరుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, త్వరలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో బీజేపీకి తగిన బుద్ధి చెప్పడం మా లక్ష్యం అని వారు హెచ్చరించారు.

# సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

**పరిగి ఎమ్మెల్యే టి. రాం మ్మోహన్ రెడ్డి...**



క్రిస్ మస్ కేక్ కట్ చేస్తున్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 23). సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి. రాం మ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగిలోని తుంకల్ గడ్డలో గల స్మూర్ణఫెయిత్ చర్చ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలో డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ సోదరుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు.ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవడం వల్ల ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని,క్రిస్టియన్ సోదరులకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారి అభివృద్ధికి మరియు సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గంలో గల క్రిస్టియన్ చర్చల అభివృద్ధికి మరియు ఆస్తుల పరిరక్షణకు తన వంతు కృషి ఉంటుందని క్రిస్టియన్ సోదరులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రైన్ కలెక్టర్ ఉమా హారతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాంరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్ పవర్, కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యారడైజ్ - శామీర్ పేట్ ఎలివేటెడ్ కారిడార్ భూసేకరణ వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):

ప్యారడైజ్ నుండి శామీర్ పేట్ వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు కోసం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. సోమవారం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఇంఛార్జి డిఆర్ఓ శంకర్ కుమార్‌తో కలిసి అల్వాల్, తూంకుంట ప్రాంతాల్లో స్థల సేకరణ మార్కింగ్ పనులను పరిశీలించారు.ప్రాజెక్టు కింద భూములు కోల్పోయే యజమానుల పత్రాలు, రేషన్ కార్డులు, ఆధార్, ఓటర్ ఐడి తదితర దస్తావేజులను పరిశీలించిన అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో చర్చించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రవ్ మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప





దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్23): దౌల్తాబాద్ మండల కేంద్రానికి అంబులెన్స్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు మరియు మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నిసార్లు విన్నవించిన దౌల్తాబాద్ మండలాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలిపిన వెంటనే అంబులెన్స్ మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



# ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రేవంత్ సర్కార్

- ఇంటింటికి నల్ల నీరు అందించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు
- రిజర్వాయర్లను పరిశీలించిన మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 23): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను నెరవేర్చలేక యావత్ తెలంగాణ ప్రజలందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిర్మితమైన మూడు రిజర్వాయర్లను సోమవారం ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంచినీటి కష్టాలు తొలగించడం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఇండ్లకు మంచినీరు ఇచ్చేంతవరకు ఓటు అడగరని ఆనాడు మాట్లాడానికి కేసీఆర్ ఇచ్చిన మాటలు నిలబెట్టుకున్నారని ప్రతి ఇంటికి నల్లా నీరు అందించడం జరిగింది అని ప్రజల మధ్యలో ఆమె గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో ఏం జరుగుతుంది అని ప్రజలు నిర్ణయించాలని ఎలాంటి అవగాహన లేకుండా ఏ రంగం పైన సరియైన అవగాహన లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అత్తవ్యక్తం చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, ఎం ఎం సి బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, ఏనుగు రామ్ రెడ్డి, బి ఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కాలనీవాసులు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వ భూ భారతితో రైతుల భూ సమస్యలకు చెక్

**– మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్**



మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 23): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ధరణిపోర్టల్తో ఎదుర్కొంటున్న భూసమస్యలన్నింటికి చెక్ పెట్టడానికి భూ భారతిని అమలులోకి తేనున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, కాంగ్రెస్ సీనియర్నేత సూధిని శరత్రెడ్డిలు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్లో రాష్ట్ర వ్యాప్తంగా రైతు సమస్యలు తీరకపోగా కుప్పలు తెప్పలుగా కొత్త సమస్యలకు కారణమైనట్లు ఆయన విమర్శించారు. మాడ్గుల మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు వెంకటేష్కురుమ, ముత్యంరెడ్డి, అరవింద్లతో కలిసి వారు మాట్లాడుతూ ధరణి పోర్టల్ మూలంగా ఏ చిన్న భూసమస్య వచ్చినా చదువు రాని రైతులు పనులు మానుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారని, ధరణి పోర్టల్ మూలంగా తమ ప్రమేయమే లేకుండ తమ భూములు ఎప్పుడో ఏమవుతాయో తెలియని అయోమయంలో గడిపినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేసి ధరణి పోర్టల్ను రద్దు చేసి, రైతుల సమస్యలు తీర్చే భూ భారతిని అమలులోకి తీసుకువస్తున్నట్లు కాట్ల యాదయ్యగౌడ్, అన్నెపాక జంగయ్య, సూధిని శరత్రెడ్డిలు పేర్కొన్నారు.

# రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

**–టీయూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్బర్**



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 23) ః ఈనెల 28,29,30 తేదిలలో నల్గొండలోని లక్ష్మి గార్డెన్లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీయూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్బర్ అన్నారు. సోమవారం మండల విద్యాధికారి ఎల్.పురన్దాస్తో కలిసి రాష్ట్ర విద్యావైజ్ఞానిక మమాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పీఆర్సీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులందరికి ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. నూతన జాతీయ విద్యావిధానం తీరుతెన్నెలు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మకమైన విద్యనందించడంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించనున్నట్లు తెలిపారు. ఈ అంశాలపై రాష్ట్ర ప్రతినిధుల సభలో తీర్మాణం ప్రవేశపెట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షప్రధాన కార్యదర్శులు పడాల ప్రవీణ్, కనిగే నర్సింలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిరణ్మహేందర్రెడ్డి, సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దర్శన్గౌడ్, ఉపాధ్యాయులు రాములు, ఉమామహేశ్వర్, అమర్చంద్, రవి, అర్చన, స్వాతి, వసీంరుమానా తదితరులు ఉన్నారు.

# టిఎస్ యుటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక సభలను విజయవంతం చేయాలి

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్**



కందుకూరు, మేజర్న్యూస్ ( డిసెంబర్ 23):టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక సభలను విజయవంతం చే యాలని టీఎస్ యుటీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ తెలిపారు. రాష్ట్ర ఆరవ మహసభల గోడపత్రికను సోమవారం మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణలో మండల నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ...ఈ సంవత్సరం వైజ్ఞానిక మహసభలను నల్గొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28,29,30 తేదిలలో మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహసభలలో ప్రభుత్వ విద్యారంగంపై లోతైన చర్చ జరుగుతుందని, రాబోయే కాలానికి ప్రభుత్వ రంగం, ఉపాధ్యాయులు అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతందని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, రాష్ట్రమంత్రులు, విశ్లేషకులు, ప్రొపెసర్ నాగేశ్వర్, విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి, పాల్గొంటారని, అధిక సంఖ్యలో పాల్గొని మహసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య, కవిత, గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ విష్ణుప్రియ, మండల అధ్యక్షులు రవి, ప్రధానకార్యదర్శి డాక్టర్.బుగ్గరాములు, ఈశ్వర్, బుక్యానాయక్,జైపాల్, శ్రీనివాస్ రావు, స్టాన్లీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్లోకి చేరికలు

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన సంద్రాల్లగడ్డతాండ మాజీ ఉపసర్పంచ్, సంద్రాల్లగడ్డ, మర్రిబండ, తోడేలుగుండుతాండల నాయకులు, తాండవాసులు
- పార్టీలో చేరినవారికి శాలువాలు కప్పి స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్



మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 23): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్లో చేరుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్సి మాజీ చైర్మన్ భట్టు కిషన్రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన గ్యారెంటీ పథకాలు, మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిలను అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం సంద్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతి పరిధిలోని రెడ్డిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు ఆరోగ్యరెడ్డి, సంద్రాల్లగడ్డతాండ తాజా మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి, సంద్రాల్లగడ్డతాండ, మర్రిబండతాండ, తోడేలుగుండుతాండలకు చెందిన సుమారు 35మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం సభావత్ జైపాల్నాయక్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్రెడ్డి, సూధిని శ్రీనివాస్రెడ్డిలతో కలిసి కాంగ్రెస్లో చేరినవారికి బికెఆర్ శాలువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్లో చేరినవారిలో సంద్రాల్లగడ్డతాండ, మర్రిబండతాండ, తోడేలుగుండుతాండలకు చెందిన దేశ్యానాయక్, లోక్యానాయక్, బీచ్యానాయక్, ఇస్లావత్ శంకర్నాయక్, రతన్నాయక్, విజేందర్నాయక్, నరేష్నాయక్, పకీరానాయక్, రాత్లావత్ శంకర్నాయక్ తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం



కందుకూరు, మేజర్న్యూస్ ( డిసెంబర్ 23): మండ లంలోని కొత్తూర్ ధర్మశాస్త్ర సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు సోమవారం శ్రీనివాస్ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా దాతలు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సాయిగౌడ్, మహేందర్, బాబుగౌడ్, రాజేష్, సతీష్, హరి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతను

# రైతులు ఉపయోగించుకోవాలి

**● మండల వ్యవసాయ అధికారులు ● శామీర్ పేటలో అంతర్జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహణ**



షామీర్ పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః శామీర్ పేట్‌లో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ ఋణాల ప్రయోజనాలు, పంటల నిర్వహణ, మరియు ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించారు. మూడు చింతలపల్లి మండల వ్యవసాయ అధికారి రవి కుమార్, షామీర్ పేట్ మండల వ్యవసాయ అధికారి రమేష్ యాదవ్ రైతులకు ఏ కాలంలో ఏ పంటలు వేయాలో సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా పంటల దిగుబడి పెంచాలని రైతులకు సూచించారు.

**బీమా పథకాల అవగాహన:**

మేడ్చల్ లీడ్ బ్యాంక్ అధికారులు లక్ష్మీకాంత్ రెడ్డి, సతీష్, మరియు కెనరా బ్యాంక్ మేనేజర్ సాగర్ రైతులకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా పథకం, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల ప్రయోజనాలను వివరించారు.

**ఆర్థిక భద్రత మరియు సైబర్ మోసాలపై జాగ్రత్తలు:**

ఆర్థిక సైబర్ మోసాలను నివారించేందుకు బ్యాంకు ద్వారా అందించే పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. బీమా పథకాల ద్వారా అనుకోని ప్రమాదాల సమయంలో 2 లక్షల రూపాయల వరకు భద్రత లభిస్తుందని, ప్రతి రైతు బీమా పథకాలలో చేరి తమ కుటుంబ భద్రతను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సాక్షరతా కేంద్రం (సిఎల్ఎఫ్) కౌన్సిలర్లు జ్యోతి, శ్రీకాంత్, సౌందర్య పాల్గొని పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామ పెద్దలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల సందేహాలకు సమాధానం ఇచ్చి, దరఖాస్తులను స్వీకరించారు.



## పీవీ తెలంగాణలో పుట్టడం మన అదృష్టం: మేడ్చల్ కాంగ్రెస్

**● మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. భారత రత్న స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంతాయిపల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పీవీ నరసింహారావు దేశానికి ఆర్థిక రంగంలో నూతన మార్గాలను చూపారు. ఆయన దూరదృష్టితో భారతదేశం గ్లోబల్ మార్కెట్‌లో అగ్రగామిగా ఎదిగింది. ఆయన చూపిన మార్గాలు రాజకీయం, ఆర్థికత, సామాజికతలలో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి" అని సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "పీవీ నరసింహారావు నిబద్ధత, దూరదృష్టి యువతకు గొప్ప ఆదర్శం. ఆయన సేవలను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యమని" అన్నారు. మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, "ఆర్థిక సంస్కరణల రూపకర్తగా పీవీ ప్రతిభను గుర్తించినందుకు దేశ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన ఆదర్శాలను కొనసాగించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్,మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఎ – బి బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ కుమార్ గౌడ్,తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల అధ్యక్షులు వై. శంకర్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు రామ రావు,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్,పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్‌మాజీ జెడ్పీటీసీ పోలోమొల్ల బాలేశ్,పడాల యాదగిరి గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పీవీ చిత్రపటా నికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పీవీ నరసింహారావు రాజకీయ, ఆర్థిక సేవలపై చర్చలు జరిగాయి. ఆయన జీవితంపై ముఖ్యమైన ఘట్టాలను వివరిస్తూ, యువతకు స్ఫూర్తిగా నిలిచేలా కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

**● ఉచిత కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన**
**● పట్టణ, పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు**
**● రాజ్‌కుమార్‌కు శుభాకాంక్షలు వెలువ**

తాండూరు మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23)ః తాండూరు పట్టణంలో జాతీయ బిసి సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాండూర్ పట్టణంలో స్థానిక ఎంపీటీ ఫంక్షన్ హాల్‌లో శంకర హాస్పిటల్ హైదరాబాద్ సౌకర్యంతో గ్లోబల్ యువతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి దాదాపు 300 పైగా మందికి వైద్యులు కంటి పరీక్షలు చేశారు. స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో బీసీ సంఘం యువ నాయకులు రాము ముదిరాజ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. అనిత రమేష్ టైలర్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని మల్రెడ్డిపల్లి మరియు ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు టిఫిన్ బాక్స్ మరియు వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. బషీరాబాద్ మండల అధ్యక్షులు నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రెడ్డి ఘనపూర్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే వస్తువులు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, స్కేల్ జన్మదిన సందర్భంగా పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో యువకులు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... స్థానికంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరం గురించి కొని ఆడారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల అభినందించారు. అలాగే పట్టణ ప్రముఖులు వ్యాపారవేత్తలు కుల సంఘాల నాయకులు వివిధ



రాజకీయ నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ శుకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మండలాల అధ్యక్షులు, లక్ష్మణాచారి, నరేందర్, బసంత్ కుమార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**● మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి**



ఇంటింటి సర్వేలో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలి

**● శ్రీ పాంబండ దేవాలయం చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి**



డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్యయ్యను సన్మానిస్తున్న శ్రీ పాంబండ దేవాలయం చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి

కుల్కచర్ల మేజర్ న్యూస్( డిసెంబర్ 23): దక్షిణ భారతదేశంలోనే ఏకశిలా పర్వతముగా పేరుగాంచిన శ్రీ పంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి తోడ్పాటును అందించాలని శ్రీ పామండ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కోత్తకుర్మా సత్తయ్య రంగారెడ్డి జిల్లాడిసిసి డైరెక్టర్ కుల్కచర్ల సొసైటీ చైర్మన్ కనకం మొదలయ్యలు శ్రీపాంబండ రామలింగేశ్వర స్వామి దర్శించుకున్నారు. అనంతరం వారిని దేవాలయం చైర్మన్ చలవలతో సన్మానించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ప్రతి పౌర్ణమికి నిర్వహించే గిరి ప్రదర్శనకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిజియం కిరణ్ కుమార్, సీఈవో బక్కారెడ్డి డిసిసిబి సిబ్బంది దేవాలయం పూజారి పాండు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న రాహుల్ నాయక్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బిఎస్ ఆంజనేయులు ముదిరాజును అఖిల భారత బంజారా సేవా సమితి తాలూకా అధ్యక్షుడు రాహుల్ నాయక్ తన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, సేవాలాల్ సేన నాయకులు కుల్దీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే నిరుపేదలకు ఇండ్ల మంజూరు

- తెలంగాణ ప్రభుత్వం ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రూ. 5లక్షలు మంజూరు
- అర్హులైన పేదలకే ఇండ్లు మంజూరు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ క్షేత్రస్థాయి సర్వే
- సర్వే అధికారులకు ప్రజాపాలనలో దరకాస్తు చేసుకున్నవారందరు సహకరించి లబ్ధిపొందాలి
- ఆర్కపల్లి ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేలో తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇండ్లులేని లక్షలాది మంది పేదలకు మూడు విడతలుగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పేదలు ఇండ్ల మంజూరుకు నోచుకోలేదని ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ఆరోపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిల్లో భాగంగా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఇంటింటి సర్వేకు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో సోమవారం పంచాయతి కార్యదర్శి సత్యనారాయణరాజు, ఇందిరమ్మ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత ఏర్పుల బిక్కయ్య తదితరులతో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేందుకు సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మంజూరు చేసే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పురోగతిని బట్టి మొత్తం 5లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో ఆర్కపల్లి గ్రామానికి చెందిన అనేకమంది పేదలకు ఇందిరమ్మ ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3ల్లో ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని, ఇంకను మిగిలివున్న పేదలందరికి ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరు చేయించేలా కృషిచేస్తామని తెలిపారు. ప్రజాపాలనలో దరకాస్తు చేసుకున్నవారందరు సర్వే అధికారులకు సహకరించి లబ్ధిపొందాలని ఏర్పుల కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల ఐకెపి కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ ఆనంద్, స్థానికులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ ఔట్ స్టోర్సింగు సిబ్బందితో పాటు హైడ్రా అధికారులు పర్యవేక్షణ

★ భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 23): భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి పలువురు తో కలిసి ఈనెల 16న 8 అంశాల పై కూడిన అక్రమ నిర్మాణాల గురించి హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో సోమవారం హైడ్రా అధికారులు బడంగ్పేట్ కార్పొరేషన్ లో పర్యవేక్షించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, మేయర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు గత కొంత కాలంగా లేవుఔట్ లోని కాలనీలలో ఖాళీ స్థలాలు పార్కు స్థలాలు అక్రమణానికి గురవుతున్నాయని అన్ని వివరాలతో కొన్ని సాక్షదారులతో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కు కమిషనర్ కు ఫిర్యాదు చేసి, అనేక సందర్భాల్లో పత్రిక ముఖంగా వివరాలు వెల్లడించడం జరిగింది. ఇలాంటి స్పందన ప్రాథమిక విచారణ జరపక పోగా కబ్జాదారులకు ప్రోత్సాహం ఇచ్చే విధంగా వ్యవహరిస్తూ కాలయాపనం చేశారు. గత కౌన్సిల్ సమావేశంలో ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లేవనెత్తారు. అయినా కమిషనర్, మేయర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు ఎలాంటి స్పందించ లేదు అన్నారు. కార్పొరేషన్ కమిషనర్ గాని టౌన్ ప్లానింగ్ అధికారులపై చేసిన ఆర్డర్ల మేహి లాను సహితం లెక్క చేయలేదు. విసిగిన ఫిర్యాదారులు డిసెంబర్ 16వ తారీఖున భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్



అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి తో పాటు పలువురు నాయకులు కలిసి హైడ్రా కమిషనర్ కు 8 అంశాలలో కూడిన విషయమై ఫిర్యాదు చేశారు. అందుకు వెంటనే స్పందించి సోమవారం హైడ్రా అధికారులు బడంగ్పేట్ టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడంతో ఔట్ స్టోర్సింగ్ సిబ్బందితో కలిసి ఫిర్యాదారుల సమక్షంలో ప్రాథమిక విచారణ స్థలాల పరిశీల చేశారు. నివేదిక ఆధారంగా త్వరలో తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, మున్సిపల్ ఔట్ స్టోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు దళపతిగౌడ్‌కు అభినంధనల వెల్లువ

★ సత్కరించి అభినంధించిన నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు వంశీకృష్ణలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి గాదెమోని దళపతిగౌడ్ గెలుపొందారు. ఈమేరకు సోమవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణలు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు దళపతిగౌడ్‌ను శాలువాలతో సత్కరించి అభినందించినట్లు మాడ్గుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ బాబా తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు రాపోతు అనిల్‌గౌడ్, అభినవ్‌రెడ్డి, కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాల్‌రాజ్, కడ్తాల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వినోద్‌నాయక్‌లతో కలిసి ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణలు వేరు వేరుగా దళపతిగౌడ్‌ను సత్కరించి అభినందించినట్లు బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్చ జంగయ్యగౌడ్, వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారని యూత్ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు బాబా తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా రామానుజన్ జన్మదిన వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 23): మహేశ్వరం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సోమవారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. విద్యార్థులు వివిధ రకాల మ్యాథ్స్ ప్రాజెక్టులు,నమూనాలు పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులకు వివిధ రకాల క్విజ్ పోటీలు,మ్యాథ్స్ రంగోలి రూబ్రిక్స్ క్యూబ్ పోటీలను నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈ గోపి మాట్లాడుతూ గణిత శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ భవిష్యత్తులో గణిత శాస్త్రం ద్వారా ఉద్యోగ అవకాశాల గురుంచి తెలియజేసి విద్యార్థులకు మార్గదర్శకం చేశారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వత్సల కుమారి,నాగకళ,సురయ బేగం,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలూర్‌ను మండలంగా ఏర్పాటు చేయాలి

-ఎమ్మెల్యేకు గ్రామస్థుల వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని సోమవారం ఆలూర్ గ్రామస్థులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.... చేవెళ్ల మండలంలోని ఆలూర్ గ్రామం ప్రత్యేక మండలం ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని, చేవెళ్లను మున్సిపాలిటీగా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందన్నారు. చుట్టుపక్కల గ్రామాలైన ఆలూర్, అంతారం, హస్తేపూర్, నవులాయపల్లి, ఎంకన్నగూడ, కౌకుంట్ల, తంగడపల్లి, మడికట్టు, తల్లారం, దుద్దాగు, న్యాలట, సింగప్పగూడ, మీర్జాగూడ, బస్తేపూర్, చన్‌వెల్లి, ఇక్కారెడ్డిగూడ, కిష్టాపూర్, నాంచేరి, ఇంద్రారెడ్డినగర్, ఖానాపూర్, ఘనాపూర్, దేవరంపల్లి, ముడిమ్యాల, రావులపల్లి, కుమ్మెర, దర్మసాగర్, గొల్లపల్లి, ఎన్కేపల్లి, మొండివాగు గ్రామాలను కలుపుతూ ఆలూర్‌ను మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. చేవెళ్లకు ఆలూర్ గ్రామం 15కిలో మీటర్ల దూరంలో ఉందని, పనుల నిమిత్తం చేవెళ్ల మండల కేంద్రానికి రావడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కవ్వగూడెం నర్సింలు, జి.ఆశోక్, కసిరె వెంకటేష్, తోట చంద్రశేఖర్, ప్రభాకర్, కుమార్, శ్రీశైలం, శ్రీనివాస్, నరేందర్, యాదిరెడ్డి, షబ్బీర్, శేఖర్, నర్సింలు, బన్ని తదితరులు ఉన్నారు.

# ఘణంగా జాతీయ గణిత దినోత్సవం




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు23): మండల పరిధిలోని ఎలికట్ట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గ ణిత దినోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పాఠశాలలో విద్యార్థులకు గణితంపై క్విజ్ పోటీలు, పాటల పోటీలతో పాటుగా చిత్రలేఖనం, గణితంపై టిఎల్‌ఎం ప్రదర్శన వంటివి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు కృష్ణమ్మ, ఉపాధ్యాయినిలు అరుణ, రేణుక, ఓఎస్ మోహన్, అంగన్ వాడీ టీచర్ శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బచ్ పన్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

● విభిన్న కాన్సెప్ట్‌లతో ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులు
● విద్యార్థులను అభినందించిన డిఇఓ రేణుకా దేవి




వికారాబాద్ మేజరన్యూస్ (డిసెంబర్ 23): బచ్ పన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బచ్ పన్ పాఠశాలలో విద్యార్థులతో గణిత బోధనపై సులువైన మార్గాలు సూచించే విభిన్న కాన్సెప్ట్‌లతో ప్రదర్శన నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి విద్యార్థుల ప్రదర్శనను సందర్శించి అభినందించారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకైనా గణితమే ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు. పాఠశాల డైరెక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప మేధావులలో శ్రీనివాస రామానుజన్ గణిత విశ్లేషణ అజరామరమైనదని అన్నారు. సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడని తెలిపారు. అంత గొప్ప మేధావి అయినా రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. విద్యార్థు లంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. గణితా నికి సంబంధించిన అంశాలలో విద్యార్థుల ప్రదర్శన చాలా బాగుందని అన్నారు. జామెట్రీ పార్క్, ఫ్రాక్షన్, మ్యాజిక్ బోర్డ్, మెమొరీ గేమ్స్, మ్యాప్ స్టాల్, ఎల్ సి ఎం, 9 టేబుల్ విత్ ఫింగర్స్, ప్రైమ్ నంబర్ గేమ్ వంటి విభిన్న కాన్సెప్ట్‌తో విద్యార్థులు నిర్వ హించిన గణిత ప్రదర్శన ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా ప్రశాంతి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# అన్నీ మతాల వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది

● శాంతికి చిహ్నం యేసు
● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నీ మతాల వారి అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలేస్‌లో సోమవారం నాడు ప్రభుత్వ పరంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి అమలు జరుపుతుందని అన్నారు. శాంతికి ససింహ్నం యేసు ప్రభు అని చెప్పారు. తాండూరు ప్రాంతంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ చెర్మన్ స్వప్న, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్, కోట్ పల్లీ మార్కెట్ కమిటీ చెర్మన్ అంజయ్య, క్రైస్తవుల మాత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




.క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే

# రుణమాఫీ హామీ బుట్టదాఖలు

● మేడ్చల్ రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి ● సుదర్శన్ రెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి రైతుల సమస్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఓట్ల కోసం ఇచ్చిన రుణమాఫీ హామీని ప్రభుత్వం విస్మరించిందని ఆయన విమర్శించారు. ఘట్కేసర్ సహకార సంఘంలో 1200 మంది రైతుల్లో ఒక్కరికి కూడా రుణమాఫీ అమలు కాలేదని పేర్కొన్నారు. ఇది జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని వెలుగులోకి తెచ్చిన లాల్ బహదూర్ శాస్త్రీ గారి ఆదర్శాలను అవమానించినట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ అమలుకు డిమాండ్ చేస్తూ, ఘట్కేసర్ నుండి మేడ్చల్ కలెక్టరేట్ వరకు ట్రాక్టర్లపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంగా, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. రైతుల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ రైతు సంఘం డైరెక్టర్ జిల్లాల పోచిరెడ్డి, ఎస్సి మోర్చా అధ్యక్షులు కరుణాకర్, రైతు నాయకులు మహిపాల్ రెడ్డి, కీసర మండల ప్రధాన కార్యదర్శి కోలా బాలరాజు యాదవ్, నర్సింహులు యాదవ్, లక్ష్మన్ యాదవ్, మధుసూదనరెడ్డి, వెంకట్ రెడ్డి, పద్మరెడ్డి, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం పాలిట సంజీవని సీఎం సహాయ నిధి

– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న
చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : పేదల ఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పాటును ఇస్తున్నదని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో సోమవారం ఎస్.దినేష్ రూ.39వేలు, జి.పూర్ణచందర్ రూ.12,500, బి.మలన్ రూ.27వేలు, హైమావతి రూ.60వేలు, రమేష్ గుప్తా రూ.12,500, కె.శ్రీధర్ రూ.34,500, నానావత్ శంకర్ రూ.21వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు చైర్మన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక అనారోగ్యల బారిన పడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పాటును అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు నర్రి కాశయ్య కురుమ, బద్దం జగన్ మోహన్ రెడ్డి, భైర ఐలయ్య, మీసాల రాజేష్, రామ కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా భవనం అదనపు అంతస్తు తుది దశ పనులు

● పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



డ్వాక్రా భవనం నిర్మాణం పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 23) : పోచారం మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో డ్వాక్రా భవనం అదనపు అంతస్తు నిర్మాణం తుదిదశ పనులను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సోమవారం పరిశీలించారు. మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు రూ.15 లక్షల అంచన వ్యయంతో నిర్మించిన డ్వాక్రా భవనం అదనపు అంతస్తు తుది దశ పనులు పూర్తి చేసుకొని త్వరలో మహిళలకు అందుబాటులోకి రానున్నదని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీని అని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీటవేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ చైతన్య, సూపర్వైజర్ సుభాష్, గుత్తేదారు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో క్రిస్మస్ వేడుకలు




క్రిస్మస్ వేడుకల్లో శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొడంగల్, డిసెంబరు 23 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ విభిన్న మతాలకు పుట్టినిల్లు భారతదేశామని విద్యార్థులకు వివరించారు. శాంతా క్లాజ్ వేషాధారణలో విద్యార్థులు అలరించారు. అనంతరం క్రిస్మస్ నృత్యాలతో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవీన ఆదర్శ పాఠశాలలో గణిత దినోత్సవం



కొడంగల్, డిసెంబరు 23 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతీ వ్యక్తి నిజ జీవితంలో గణితంతో సంబంధం ఉంటుందని, విద్యార్థులు గణితం పట్ల భయాన్ని వీడి ఇష్టంతో సాధన చేయాలని సూచించారు. గణితంకు సంబంధించిన ప్రాజెక్టులు, భవిష్యత్తులో గణితం పట్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు గణితం పరికరాలు, చార్ట్‌లను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్‌బేగం, సునీత, సంగీత, అరుణ, నాజీయా, ప్రభాకర్, అతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 114 ధరఖాస్తులు

● వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23)ః ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్రగార్లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (114) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈ సందర్భంగా ,క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్‌లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి

● బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర




ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న కమిషనర్ శరత్‌చంద్ర

గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం కార్పొరేష న్ పరిధిలోని 4 వ డివిజన్ హైదర్‌షాకోట్, 15 వ డివిజన్ శాంతినగర్ కాలనీ, 16 వ డివిజన్ రఘురాంనగర్ కాలనీలలో సర్వే ప్రక్రియను నిర్వహించారు. ఈ సర్వేను కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని తెలిపారు. ఈ మేరకు అధికారులందరినీ సమన్వయం చేసుకొని పని చేస్తున్నామన్నారు. ప్రజలు సర్వేకు సహకరించి వివరాలను అందించాలన్నారు. ప్రభుత్వం ఈ సర్వే ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ మేరకు ప్రజలు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వెంకటప్ప, బిల్ కలెక్టర్లు నరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో సేవా కార్యక్రమాతోనే అవార్డు

● జిల్లా లయన్స్ ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్. మహేంద్రకుమార్‌రెడ్డి ● మహేంద్ర కుమార్‌రెడ్డికి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లీడర్ షిప్ మెడల్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 23): లయన్స్ క్లబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సేవాకార్యక్రమాలు నిర్వింహచడంతో అవార్డు రావడం జరిగిందని కందుకూరు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, 320 జిల్లా పస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్.మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను నగరంలోని నోవాటెల్ ముగిసిన 17 దేశాల ఇస్పామి ఫోరం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లీడర్ షిప్ మెడల్ ను ఇంటర్నేషనల్ ఫౌండర్ పాటి హిల్స్,ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఏ.పీ సింగ్ సమక్షంలో అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. సంద ర్భంగా మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ...సేవా కార్యక్రమాలలో చురుకుగా ఎండి జిల్లా పురోగాభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడంలో తన వంతు కృషి చేస్తునందుకు అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఇలాంటి గుర్తింపు ద్వారా తన బాధ్యత మరింత




పెరిగిందని, చుట్టు, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి ఇతోధికమైన సేవలను అందించాలని బావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన కందుకూరు క్లబ్ సభ్యులకు, జిల్లా అధికారులకు కృతజ్ఞతులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు విఠల్‌రెడ్డి,జిల్లా అదనపు కార్యదర్శి అంజయ్య, మాజీ అధ్యక్షులు బి.రామ్‌రెడ్డి, దీపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్ ఫంక్షన్ హాల్లో పనులను తర్వగతిన పూర్తి చెయ్యాలి

● మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



లేనిన్ నగర్ నిరుపేదల ఫంక్షన్ హాల్ పరిశీలించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి.

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 23):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్‌లో నిరుపేదల కోసం నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...లెనిన్ నగర్‌లో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిరుపేదల కోసమని రెక్కాడితే డొక్కాడని ఇక్కడ నివాసం ఉంటున్నారని వారు ఏవైనా శుభకార్యాలు చేసుకోవడానికి ఉచితంగా ఈ హాలు నిర్మిస్తున్నామని ఈ హాల్ పనులు త్వరగతన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారు లని కాంట్రాక్టర్లకు ఆదేశించినట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్, బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం

● పరిగి డివిజన్ షీ టీమ్ ఇన్చార్జ్ నర్సింలు




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీమ్ బృందం

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)మహిళల సంరక్షణ,భద్రతే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం అని పరిగి డివిజన్ షీ టీమ్ ఇన్చార్జ్ నర్సింలు అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సేవా కేంద్రమని,ఇది మహిళలు,పిల్లలు,కుటుంబ హింస, బాధితుల మద్దతు,న్యాయం పొందడానికి సహాయపడుతు,బాధితులకు ఒకే చోట అన్ని సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. మహిళలు,విద్యార్థినీలు సోషల్ మీడియా వేధింపులు,అక్రమ రవాణా,బాల్య వివాహాలు లాంటి వాటిని,అలాగే బాల్య కార్మికులు,బోండెడ్ లేబర్,ఫోక్సో చట్టం, పని వేధింపులు,మహిళల ను మంచి,చెడు టచ్చెస్,యాంటి ర్యాగింగ్,సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ లాంటి వాటికి షీ టీమ్స్ ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని ఆయన వివరించారు. అత్యవసర సమయాల్లో మహిళలు,అమ్మాయిలు ఇబ్బందులకు గురైతే 100 కు కానీ..షీ టీమ్ ఫోన్ నెంబర్ 181 కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ సభ్యులు మనీషా, శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం

● ప్రజావాణిలో 94 ఫిర్యాదులు స్వీకరణ
● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 94 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. ఇంఛార్జి డిఆర్ఓ శంకర్ కుమార్‌తో కలిసి పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిశీలించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులపై సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, ప్రతీ ఫిర్యాదుపై చర్యలు తీసుకుని వాటిని ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం ప్రజలకు తక్షణ సమస్యల పరిష్కారం అందించే వేదికగా నిలుస్తుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# నకిలీ ఫోన్ పే ద్వారా మోసం చేస్తున్న యువకుడి అరెస్ట్




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః నకిలీ ఫోన్ పే యాప్ తో దుకాణ సముదాయాల వాళ్లను మోసం చేస్తున్న కాట్రావత్ వినోద్ అనే యువకుడు పై కుల్కచర్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఒక పెట్రోల్ బంకులో 400 రూపాయల పెట్రోల్ పోసుకొని ఫోన్ పే లో డబ్బులు వేశారు. కానీ అది పెట్రోల్ బంక్ నిర్వాహకులకు జమ కాలేదు అనుమానం వచ్చినవాళ్లు అతన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ లో తీసుకెళ్లగా అది నకిలీ ఫోన్ పే యాప్ అని ఫోన్ పే ద్వారా దుకాణదారులకు డబ్బులు వేసినట్లుగా వస్తుంది తప్పిస్తే ఎవరికి కూడా డబ్బులు వెళ్ళవని నిందితుడు పోలీసులు సమక్షంలో ఒప్పుకున్నాడు. అట్టి యువకుడిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# డిసెంబర్ నెల ప్రాముఖ్యత ఉన్న నెల

● తాండూరు నియోజకవర్గంలో శిలావస్థలు ఉన్న చర్చీల రూపురేఖలు మారుస్తాం ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః తాండూరు నియోజక వర్గంలోని ఆయా గ్రామాల్లో శిలావస్థలో ఉన్న చర్చీల న్నింటినీ రాబోయే రోజుల్లో రూపురేఖలు మార్చేస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు నియోజకవర్గానికి చెందిన క్రైస్తవులతో తాండూరు పట్టణ సమీపంలోని వైట్ ప్యాలెస్లో క్రిస్టియేన్ మైనారీస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలో రూ.25 కోట్లు వెచ్చించి అన్ని చర్చిలను నిర్మించి అభివృద్ధి చేసే బాధ్యత మాదని అన్నారు. దేశంలో విద్య, వైద్య రంగంలో క్రైస్తవులే ముందున్నారని, ప్రభుత్వ కార్యక్రమాల్లో వారికి సముచిత న్యాయం కల్పిస్తామన్నారు. డిసెంబర్ నె లలలో వచ్చే క్రైస్తవుల పండుగకు ప్రాముఖ్యత ఉందని, ఈ పండుగతోపాటు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం కూడా డిసెంబర్ 9న కావడం, తెలంగాణ ఏర్పాటుకు డిసెంబర్ 25నే రాష్ట్రం ప్రకటించడం వంటి వాటితో ఈ నెలకు ప్రాముఖ్యత సంతరించుకుంద న్నారు. క్రైస్తవ సోదరులందరికీ రాబోయే రోజుల్లో తెల్ల రేషన్కార్డులతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, ప్రభు త్వ పథకాలు అన్నింటినీ సమాన వాటాలో అందిస్తామ న్నారు. క్రిస్టమస్ పండుగను తాండూరు నియోజకవర్గంలో ఘనంగా జరుపు కోవాలని సూచించారు. పదేళ్ల రాక్షస పాలనలో క్రైస్తవులు ఎవరూ బాగుపడలేదని అన్నారు. విద్య, వైద్య రంగంలో క్రైస్తవులు దేశానికి సేవలందిస్తున్నారని, పాపులను రక్షించడానికి ఏసుక్రీస్తు పుట్టాడని పేర్కొన్నారు. ప్రపంచలో అత్యధికంగా జరుపుకునే పం డుగనే క్రిస్మస్ నండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, తహసీల్దార్ తారాసింగ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాలరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, గాజీపూర్ నారాయణరెడ్డి, క్రిస్టియేన్ మైనార్టీ నియోజకవర్గం అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.కిరన్, డాక్టర్ సంపత్కుమార్, తాండూరు నియోజకవర్గం చర్చి సీనియర్ పాస్టర్ డీఎస్ జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్, ముస్తాఫా, నారాయణరెడ్డి, భీమయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా జేఏసీ వినూత్న నిరసన

● రోడ్డుపై నిరసన ప్రదర్శన ● క్రిస్మస్ వేడుకలతో సీఎం మనసు మార్చాలని విజ్ఞప్తి



మేడ్చల్,జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్, 23)ః జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ (జేఏసీ) ఆధ్వర్యంలో సమ్మె 14వ రోజు జిల్లా కలెక్టరేట్ ముందు కొన సాగింది. సోమవారం వినూత్నంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం ప్రభు త్వ దృష్టిని ఆకర్షించే ప్రయత్నంగా నిలిచింది. జేఏసీ సభ్యులు రోడ్డుపై కూర్చొని జన జనం చేసినాము అనే నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. క్రిస్మస్ వేడుకలతో వినూత్న నిరసన:ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకలను వినూత్నంగా జరుపుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనస్సు మార్చి, రెగ్యులర్ అయ్యేటట్లు సవరించండి అని విజ్ఞప్తి చేశారు. సోమవారం నిరసనలో ప్రత్యేక అంశాలు:జేఏసీ సభ్యులు వంటావార్పు నిర్వహించి, నిరసనను రోడ్డుపైనే ప్రదర్శించారు. ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షుడు ఫణి, ఉపాధ్యక్షు లు దేదీప్య, కోశాధికారి మల్లేష్, తదితర సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొ న్నారు. పెద్ద సంఖ్యలో జేఏసీ సభ్యులు హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటిం చారు. ఈ సందర్భంగా సమగ్ర ఉద్యోగులు సమ్మె ప్రభావంపై చర్చించి, తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని కొనసాగిస్తాం అని వారు పేర్కొన్నారు.

# దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు

మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాధా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులయ్యే అర్హులను గుర్తించడానికి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగాంగా తెలంగాణ వ్యాప్తంగా సొంత స్థలం ఉన్న వారి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఇల్లు లేని పేదలకు స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా లబ్ధిదారులు దారిద్ర్య రేఖకు దిగువన ఉండి ఉండి రేషన్ కార్డ్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని అన్నారు. లబ్ధిదారులు గ్రామంలో నివసించడం లేదా మున్సిపాలిటీ పరిధిలోని వారై ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు రాములు, కృష్ణయ్య,లక్ష్మి,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ ఎన్ఆర్ ఈజీఎస్ కింద ప్రారంభమైన సీసీ రోడ్డు పనులు



తాండూరు మండలం నారాయణపూర్ 1వ వార్డులో సీసీ రోడ్డు వేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్, మేజర్న్యూస్ (డిసెంబర్ 23)ః గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం గ్రామాలకు ఎన్ఆర్ఆజీఎస్ కింద సీసీ రోడ్డు నిర్మించేందుకు 160 మీటర్లకు గాను రూ.8లక్షలు మంజూరయ్యాయి. అట్టి పనులకు ఈనెల 6న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని నోహర్రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించారు. అయితే ఈ పనులను గ్రామానికి చెందిన ఉప్పరి నర్సింహులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ముందుగా 1వ వార్డులోని జర్నప్ప, కోటకొండ రాజు ఇంటి నుంచి కుర్వ అంజిలప్ప ఇంటి వరకు పనులను కొనసాగిస్తున్నారు. దీంతో 160 మీటర్ల దూరం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. సీసీ రోడ్డును నాణ్యతతో కూడిన రోడ్డు వేసేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. అయితే -పంచాయతీరాజ్ అధికారులు మాత్రం అట్టి రోడ్డును దగ్గరుండి పర్యవేక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

● డిసిసిబి చైర్మన్ సత్యయ్య



రామలింగేశ్వరుని సన్నిధిలో డిసిసిబి చైర్మన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని డిసిసిబి చైర్మన్ సత్యయ్య అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శిం చుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని డిసిసి బ్యాంకులో కొనసాగుతున్న లావాదేవీల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ మహిపాల్ రెడ్డి, పిఎసిఎస్ సీఈవో బక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కలిసికట్టుగా పోరాడుదాం

● ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాన్



బొంరాస్పేట్, డిసెంబరు 23 (మేజర్న్యూస్): ఎస్సీ వర్గీకరణ కోసం జాతీయ స్థాయిలో పోరాడుదామని ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాన్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని రేగడిమైలారంలోని అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రంలో అంబేడ్కర్యువజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మందక్రిష్ణ న్యాయబద్ధ కూటమితో ఎస్సీ ఉపకులా వర్గీకరణకు ఎనలేని క్రుషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో మండల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్, శ్రీనివాస్, నర్సిములు, రాములు, నర్సిములు, రాజు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక ఎమ్మార్పీస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దాసరి యేసు, ఉపా ధ్యక్షుడిగా విజయ్కుమార్, ప్రధాన కార్యదర్శిగా కర్రె ప్రభు, సంయుక్త కార్యదర్శి గా ఎఫ్.నరేశ్, సాయిలు, కార్యదర్శిగా చిన్న కాశప్ప, కోషాధికారిగా తుప్పుడు రాజేశ్, సలహాదారులుగా దాసరి చంద్రప్ప, మొగులయ్య, ఎఫ్.అంజిలయ్య, రఘుపతిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ ● ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేత



ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)ః బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ రాజేందర్ గౌడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్లో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కారం చెయ్యాలని ఎంఈఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా తమకు ఉపాధ్యాయుల కొరత ఉందని,అదే విధంగా పాముల,కోతుల బెడద ఉందని వారు తెలిపారు. పాడుబడ్డ భవనం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయనకు తెలిపారు. వీరితోపాటు శశాంక్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి,సత్యనారాయణ, లక్ష్మీకాంత్ రెడ్డి,మల్లేష్ గౌడ్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వలయాల నుండి రైతులను కాపాడాలని కలెక్టర్‌కు వినతి

**– కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి వెల్లడి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): తెలంగాణ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఫోర్త్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న కడ్తాల్ గ్రామం మీదుగా విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఏర్పాటు చేయకుండ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని స్థానిక రైతులతో కలిసి విన్నపించినట్లు కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి ఇప్పటికే కడ్తాల్ గ్రామ సరిహద్దుల గుండా 220/400/765 కెవి సాంద్రత కలిగిన హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఐదు మార్గాల గుండా ఏర్పాటుచేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ క్రమంలో బీదర్ – మహేశ్వరం పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న మరో కొత్త 765 కెవి పవర్ లైన్ ఏర్పాటు మూలంగా కడ్తాల్ పరిధిలో మిగిలిన వ్యవసాయ పొలాల రైతులు పూర్తిగా నష్టపోనున్నట్లు కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు. విద్యుత్ లైను ఏర్పాటుకు సంబంధించిన కాంట్రాక్టర్లు ఆయా ప్రాంత రైతులకు, పట్టాదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ, విద్యుత్ చట్టం 2003లోని కనీస ప్రామాణికాలు పాటించకుండా, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్‌కు రైతులతో కలిసి వివరించినట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వెంటనే విద్యుత్ ఎస్.ఇ పవర్‌గ్రిడ్ వారితో చర్చించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, రైతులు ఎగిరి శెట్టి గాంధీ, గూడూరు పెంటారెడ్డి, గోరటి జంగయ్య, మూడ నర్సింహ్మా, గూడూరు జంగారెడ్డి, శివరాజ, అభిషేక్ రెడ్డి, సుదర్శన్, బోసు రవి, శివరామకృష్ణ, రమేష్, గూద రాములు, వెంకట్ రాములుగౌడ్ పాల్గొన్నారు.

# నాగిరెడ్డిగూడ బిటిరోడ్డుకు బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలోనే శంఖుస్థాపన

**– మక్తమాధారం బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): కడ్తల్ మండలం మక్తమాధారం గ్రామం నుండి నాగిరెడ్డిగూడ వరకు కోటి 20లక్షల రూపాయల నిధులతో బిటిరోడ్డు నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ శంఖుస్థాపన చేశారని మక్తమాధారం బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో చేపట్టిన పనులకు ప్రస్తుత ఎమ్మెల్యే మరోమారు శంఖుస్థాపన చేయడం విడ్డూరంగా వుందని వారు పేర్కొన్నారు. ఈ మేరకు మక్తమాధారం గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదివెంటి సాయిలు, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మంజులచంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ గణేష్‌లు స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో రోడ్లకు కోటి 20 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. మక్త మాధారం గేట్ నుండి 50 కోట్లు వయా షాద్‌నగర్ వరకు రోడ్డు వేయించడం జరిగిందని, అదేవిధంగా కడ్తాల్ నుండి మక్త మాదారం గేటు వరకు అక్కడినుండి పడకల్ సలాపూర్ తలకొండపల్లి ఎక్స్ రోడ్ వరకు 22 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు వేయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మక్తమాదారం గ్రామంలో పాత నీళ్ల ట్యాంక్ నుండి నాగిరెడ్డి తండా వరకు కోటి 20 లక్షల తోటి బీటీ రోడ్లు మంజూరు చేయించిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో మంజూరై అప్పటి ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేసిన రోడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటూ శంకుస్థాపనలు వింతగా వుందని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం మంజూరుచేసిన ఆయా రోడ్ల కు సంబంధించి కాంట్రాక్టర్లకు ప్రొసిడింగులు కూడా అందజేశారని, గత ప్రభుత్వ హాయంలో ఏర్పాటుచేసిన రోడ్ల శిలాఫలకాలు కూడ అలాగే ఉన్నా కానీ తమ ప్రభుత్వం బిటిరోడ్లు మంజూరుచేసినట్లు గొప్పలు చెప్పుకోవడం కాంగ్రెస్ నాయకులకే చెల్లుతుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు, నాయకులు మహేందర్‌గౌడ్, యాదగిరి, జెనీల్‌కుమార్, బొద్దు కృష్ణయ్య, సత్యం, బిచ్చం, చందు, యాదగిరి, మహేష్, మల్లేష్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కర్కల్‌పహాడ్‌లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, కర్కల్‌పహాడ్ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి పాత్లావత్ లచ్చిరాంనాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హైద్రాబాద్ కామినేని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్, డాక్టర్ భావనల ఆధ్వర్యంలో 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, మాజీ ఎంపిటిసి లచ్చిరాంనాయక్‌లు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ పేదల ఆరోగ్య పరిరక్షణ, ఇబ్బందులు గుర్తించి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్యగుప్త చారిటబుల్ ట్రస్ట్‌ల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, మహేష్, మైలారం రాజు, అర్జున్, బుచ్చిబాబు, వగ్గు మహేష్, సూరిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం, ఈరయ్య, శ్రీను, వెంకటయ్య, వడ్డే వీరయ్య, నరేందర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజానికి సైన్స్ ఎంతో అవసరం

**ఎంఈవో నర్సింహ, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసరావు**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 23): జీవ శాస్త్రంలో నైపుణ్యం పెంపొందించుకుని శాస్త్రవేత్తలుగా, డాక్టర్లుగా రాణించవచ్చని మండల విద్యాధికారి సీహెచ్ నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని కందుకూరు బాలుర పాఠశాలలో మండల స్థాయిలో జీవశాస్త్రం టాలెంట్ టెస్ట్‌ను జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస రావు అధ్యతన, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, గోవర్ధన్‌రెడ్డి, జీవ శాస్త్రం ఫోరం అధ్యక్షులు రవి, ఉపాధ్యాయులు భక్యా నాయక్, మణిమాల, శ్రీనివాసులు, శాంత కుమారి, రామ్‌మోహన్, స్టాన్లీ, అన్వర్, కల్పనలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... వివిధ రకాల చిత్రపటాల ద్వారా మనము చిత్రలేఖనము అభ్యసించవచ్చని, మానవ, జంతు, వృక్ష సంబంధించిన విషయాలను అవగాహన చేసుకోవచ్చని అన్నారు. శ్రీనివాస రావు సైన్స్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.అంజయ్య మాట్లాడుతూ... సైన్స్‌లో సరైన రీతిలో అభ్యసించవల్సిన సమయం ఇదేని, సైన్స్‌కు హైద్రాబాద్ నగరం కేంద్రంగా నిలిచిందన్నారు. మండల టాలెంట్ టెస్ట్ విజేతలు తెలుగు మీడియంలో తిమ్మాపూర్ పాఠశాల విద్యార్థి శ్రీజ ప్రథమ స్థానం, కందుకూరు బాలుర విద్యార్థి శ్రీజ రెండవ స్థానం, ఆంగ్ల మాధ్యమంలో గూడూరు పాఠశాల విద్యార్థి యశ్వంత్ ప్రథమ స్థానం,తిమ్మాపూర్ పాఠశాల అభినవ్, మోడల్ స్కూల్ విద్యార్థులు విగ్నేష్, మాళవికలు ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలవగా ఉపాధ్యాయులు అభినందించారు.

### సిపిఐ శత జయంతి ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన నాయకులు




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(డిసెంబర్ 23) : ప్రజా సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పనిచేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు. సోమవారం తుర్కయంజాల్ చౌరస్తాలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ సిపిఐ 1926 డిసెంబర్ 26న ఆవిర్భవించి అనేక పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం అనే నినాదంతో గెరిల్లా దలాన్ని నడిపి 4000 మంది ప్రాణ త్యాగం చేసిన ఘనత సిపిఐ పార్టీదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సిపిఐ ఎక్కడ రాజీపడకుండా రాష్ట్ర ఏర్పాటు కచ్చితంగా జరగాలని నిరంతరం పోరాటం చేసిందని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు చేస్తుందని తెలిపారు.సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ప్రజలందరికి ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పి. శివకుమార్ గౌడ్, సిపిఐ నాయకులు పల్లపు శివకుమార్, పిల్లి కృష్ణ, బ్రహ్మయ్య, శ్రీను గౌడ్, చెక్క యాదగిరి, కొట్య నాయక్, భాస్కర్, శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, గండికోట శివ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్‌సిఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 23): 24 డివిజన్లో ఏ ఆర్ సి ఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను మేయర్ పారిజాత ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగు రామ్ రెడ్డి ప్రజా ప్రజలతో కలిసి ఏ ఆర్ సి ఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. విచ్చేసిన అతిథులను కాలనీవాసులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, డి ఈ నరసింహారాజు, బాలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, రంజిత్ రెడ్డి, కాలనీవాసులు, మహిళలు తదితరులుపాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతిగృహ విద్యార్థులకు స్వెట్టర్ల పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 23): మాడ్గుల మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సాంఘీక సంక్షేమశాఖ ద్వారా సరఫరా చేయబడ్డ స్వెట్లర్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహ సక్షేమాధికారి మసున జానయ్యనేత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌లతో కలిసి మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి 65మంది విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోవు రెండు నెలల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ఎస్సి బాలుర వసతిగృహ విద్యార్థులకు ప్రభుత్వం స్వెట్లర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, వసతిగృహ విద్యార్థులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ధనార్జనే ధ్యేయంగా హెూటళ్లు, రెస్టారెంట్ల వ్యాపారం

- రంగురంగుల బ్యానర్లతో కస్టమర్లకు అట్రాక్షన్
- నాణ్యతలేని భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు
- తింటే.. రోగాలు కొనితెచ్చుకున్నట్టే..!
- బయటఫుడ్ తినేందుకు జంకుతున్న జనం
- నిల్వ ఉన్న ఆహారం తిని, ఫుడ్ పాయిజన్తో ఆస్పత్రుల పాలు
- రోజుల తరబడి ఫ్రిజ్లో మాంసం నిల్వలు
- రోగాలతో చనిపోయిన జంతు మాంసంతో వంటకాలు ?
- క్వాలిటీ లేని నూనెలు.. పట్టించుకోని అధికారులు
- ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టాలని ప్రజల నుంచి పెరుగుతున్న డిమాండ్





మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) : ఆహార ప్రియులకు, బిర్యానీ ప్రియులకు అలర్ట్. వారం మొత్తం కష్టపడి వీకెండ్ ఫ్యామిలీతో కలిసి ఏదైనా రెస్టారెంట్లకు, చిన్న చిన్న హెూటళ్లకు వెళ్లి తింటున్నారా ? బిర్యానీతో పాటు దానికి తగ్గట్టుగా చికెన్ లాలిపప్స్, చికెన్ 65, చికెన్ కబాబ్స్ తింటున్నారా ? అయితే జాగ్రత్త.. మీరు తీసుకునే ఆహారం విషం లాంటిదే అని నమ్మక తప్పదు. మీరు లొట్టలేసుకుంటూ లాగించే ఆహార పదార్థాలు వారాల కొద్దీ నిల్వ ఉంచి మీకు పెడుతున్నారంటే నమ్మక తప్పదు. ప్రస్తుతం చాలా మందిలో తమ ఇంటికి ఫ్రెండ్స్ కానీ.., బంధువులు కానీ వచ్చినప్పుడు రొటీన్ కు భిన్నంగా ఫేమస్ రెస్టారెంట్లు, హెూటళ్ల వైపు మొగ్గు చూపుతుంటాం. ఎందుకంటే పది రూపాయలు ఎక్కువైనా సరే ఫుడ్ రుచితో పాటు శుభ్రత, నాణ్యతా ప్రమాణాలు కూడా పాటిస్తారని అందులో తింటే ఆరోగ్యానికి పెద్దగా ప్రమాదం ఉండదన్న గట్టి నమ్మకం. మేడ్చల్ మండలంలో గతంలో హెూటల్ ఫుడ్ తిని అనారోగ్యాల భారిన పడిన సంఘటనలు ఉన్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో హెూటల్ నిర్వాహకులు ఆడిందే ఆట పాడిందే పాటగా.. వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

**నాణ్యత లేమి :** నాణ్యత లేని పప్పు దినుసులు, ఫౌల్ట్రీ ఫారాల్లో చచ్చిన కోళ్లని తెచ్చి వాటితో బిర్యానీ వండి మనకు వడ్డిస్తున్నారు. కొవ్వు నూనెలు, డాల్డా కలిపిన నెయ్యి, పత్తిగింజల నూనెను చాలా హెూటళ్లలో ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లోనే జరుగుతుందనుకోవటం పొరపాటు. ఏసీ హెూటళ్లు.. రెస్టారెంట్లలోనూ కల్తీ పెద్దఎత్తున జరుగుతోంది.

మిగిలిపోయిన ఆహారాన్ని ఫ్రిజ్లో ఉంచి వేడిచేసి వడ్డించడం, నిల్వ ఉంచిన మాంసంతో చేసిన బిర్యానీలతో, ఇతర వంటకాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. సరిగ్గా ఉడికించని మాంసం తింటే అందులోని బ్రుసెల్లోసిస్ వైరస్ మనిషి శరీరంలోకి చేరుతుందని నేషనల్ రీసెర్స్ సెంటర్ ఆన్ మీట్ నిర్వహించిన పరిశోధనలో తేలింది. ఈ వైరస్ మనలో ఫ్లూతో సహా ఎనిమిది రకాల వ్యాధులకి మూల కారణం. మేకలు, గొర్రెలు తక్కువ ధరకు వస్తున్నాయని హెూటల్ నిర్వాహకులు వాటిని కొని మనకు వండి పెడుతున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

**నిబంధనలు బేఖాతర్ :**ప్రామాణిక నిబంధనలను హెూటళ్ల నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించటం తప్పనిసరి. వీటి ప్రకారం.వండిన పదార్థాలను నిల్వచేయకూడదు. తాగునీటికి ఫిల్టర్ తప్పనిసరి. వంట నూనెను ఒక్కసారికి మించి వినియోగించరాదు. మురుగు నీటికి ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. నాణ్యమైన పదార్థాలనే ఉపయోగించాలి. నిబంధనల ప్రకారం ఫుడ్ పాయిజన్ వల్ల వినియోగదారుడు మరణిస్తే హెూటల్ యజమాని తగు నష్టపరిహారం చెల్లించాలి. ఆ హెూటలు సీజ్ చేసి బాధ్యుడికి 6 నెలల జైలు శిక్ష విధించాలి. కానీ ఎక్కడా ఇవేం అమలు కావటం లేదు.

కాలం వేగంగా పరుగెడుతుంది.. మనిషి కూడా కాలంతో అంతే వేంగంగా పరుగెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించడమే మరిచిపోతున్నాడు. కొన్నిసార్లు ఇంట్లో అన్నం తినేందుకు కూడా సమయం దొరకనంతగా బిజీబిజీగా గడుపుతున్నాడు. దీంతో బయట ఆహారం తీసుకునేవారి సంఖ్య పట్టణాలతో పాటు పల్లెల్లోనూ పెరిగిపోతుంది. ఉదయం బయటకు వెళితే మళ్లి తిరిగి ఇంటికి ఎప్పుడు వస్తామో తెలియని పరిస్థితి.. ఇలాంటి సందర్భాల్లో వారికి హెూటళ్లు, రెస్టారెంట్లు, లేదా.. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లే దిక్కవతున్నాయి.. వీరి అవసరాలను ఆసరాగా చేసుకుని ఎక్కడపడితే అక్కడ హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్టఫుడ్ సెంటర్లు వెలుస్తున్నాయి. తక్కువ ధరకే బిర్యాని, నెంబర్ వన్ క్వాలిటీ ఫుడ్ అని బ్యానర్లు తయారు చేసుకుని వ్యాపారం సాగిస్తున్నారు. ఇక్కడి వరకు బానే ఉన్నా... కస్టమర్లకు నాణ్యమైన ఫుడ్ అందించడంలో మాత్రం అలసత్వం వహిస్తున్నారు. నిల్వ చేసిన చికెన్, మాంసాన్ని బిర్యానీ చేసి కస్టమర్లకు పెడుతున్నారు. దీంతో వారు అనారోగ్యాల బారిన పడిన సందర్భాలు కోకొల్లలు.. వంటనూనె మొదలు మాంసం, ఇతర నిత్యావసరాల్లో కూడా నాణ్యత పాటించడం లేదంటే ఫుడ్ బిజినెస్ చేసే వారి దందా ఏమేర సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హెూటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కానరావడం లేదు.. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు హెూటళ్లపై దాడులు చేసి ప్రజలకు నాణ్యమైన ఫుడ్ అందేలా చూడాలని ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తోంది.






# రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది

- హరిహరనందన అయ్యప్పస్వామి ఆలయ ధర్మకర్త రొండ మల్లారెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) :
రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హరిహరనందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త రొండ మల్లారెడ్డి అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పూడూరు గ్రామంలో అధికంగా పంటలు సాగు చేసే రైతులు మర్కంటి లింగం, బాసుపల్లి భూపాల్ రెడ్డిలను హరిహరనందన అయ్యప్ప స్వామి దేవాలయంలో శాలువతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు.

అనంతరం రొండ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం, సమాజం బాగుంటుందన్నారు. మనం తినే ప్రతీ మెతుకులో రైతుల కష్టం ఉంటుందని అలాంటి రైతుల అన్ని విధాల బాగుండాలని కాంక్షించారు.రైతును రాజుగా చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవి, పవన్, సంతోష్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23) :
రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని శ్రీరంగవరం గ్రామపంచాయతీ పరిధిలో గల కుమ్మరిగడ్డ గ్రామానికి చెందిన తుప్పతి మధు యాదవ్ (30) రాయిలపూర్ గ్రామం నుంచి తన స్వగ్రామానికి టీఎస్08జేఏ 8564 అనే నెంబర్ గల తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రాయిల పూర్ గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తర లించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# రైల్వే వంతెన బాధితుల సమస్యలకు పరిష్కారం కల్పిస్తాం

: తోటకూర వజ్రేష్ యాదవ్



కీసర ఆర్డీవో, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లతో కలిసి బాధితులతో సమావేశం

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 23):రైల్వే వంతెన నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితుల సమస్యలపై ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కీసర ఆర్డీవో సైదులు, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తదితరులు బాధితులతో సమావేశమయ్యారు.ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులందరికీ న్యాయం చేయడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇళ్లను కోల్పోయిన నిరుపేదలకు స్థలముంటే ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని, లేకపోతే 60 గజాల స్థలంలో ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.బాధితుల ఐదు ప్రధాన డిమాండ్లను నెరవేర్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్డీవో సైదులు మాట్లాడుతూ బాధితులకు ఇప్పటికే కోర్టులో డిపాజిట్ చేసిన పరిహారంను తీసుకోవాలని కోరారు. తదుపరి ఇంకా పరిహారం కొరకు సీసీఎల్ఏ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాయకులు, అఖిలపక్ష కమిటీ సభ్యులు, బాధితులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
24 డిసెంబర్ 2024

# అంబేద్కర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు సరి కాదు



మంచాల్, మేజర్ న్యూస్,(డిసెంబర్ 23):భారత రాజ్యాంగ నిర్మాత గౌరవ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని మంచాల్ మండలం ధర్మ సమాజ్ పార్టీ కన్వీనర్ గ్యార ప్రదీప్ మహారాజ్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని మంచాల్ మండలంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్యదర్శి రవీందర్ మహారాజ్ మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో అమిత్ షా పై నిరసనలు వ్యక్తం చేస్తున్నామన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అవమానించడం సరికాదన్నారు.భారత రాజ్యాంగం ద్వారా అమిత్ షా పార్లమెంటులో అడుగుపెట్టడం జరిగిందని, ఆ కృతజ్ఞత లేకుండా బిజెపి పార్టీ ప్రవర్తిస్తుందన్నారు. మనువాద కుట్రలకు భయపడేది లేదని వారు చేసే ప్రతి కుట్రని ధర్మసమాజ్ పార్టీ ప్రతిఘటిస్తుందన్నారు. దేశ ప్రజలకు, అంబేద్కర్ కి అమిత్ షా బే షరతుగా క్షమాపణ చెప్పాలని ధర్మసమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో- కన్వీనర్ శేఖర్, నాగార్జున, శ్రావణ్, రంజిత్, మండల నాయకులు లింగస్వామి, వినోద్, వంశీ ఆనంద్, రాజు, రవి ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దక్ష పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



జిల్లేడ్ చౌదరిగూడెం, డిసెంబర్ 23, (మేజర్ న్యూస్): జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని రామానుజన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని దక్ష పాఠశాలలో సోమవారం నాడు విద్యార్థులు గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కారస్పాండెంట్ గూడ రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితం శాస్త్రం పై అవగాహన కల్పించి విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న సృజనాత్మకమైన బోధన అంశాలను వివరించారు. శ్రీ రామానుజన్ జన్మదిన సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు రామానుజన్ గణిత బోధన పై చేసిన గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వరం

- పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అభివృద్ధి కుంటుపడేలా చేసిన బిఆర్ఎస్
- సంక్షేమ పథకాల అమలులో అధికారుల నిర్లక్ష్యం తగదు : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




ఆమనగల్లు, మేజర్‌న్యూస్, (డిసెంబర్ 23): పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు వరం లాంటివని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని రైతువేదికలో తహసీల్దార్ సి.హెచ్ లలిత ఆధ్వర్యంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అభివృద్ధి కుంటుపడేలా చేసిందని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని సంక్షేమ పథకాల అమలులో అధికారుల అలసత్వం తగ్గదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలువాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నర్సింహ్మముదిరాజ్, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మా, కౌన్సిలర్లు రాధమ్మ వెంకటయ్య, కృష్ణయాదవ్, చెన్నకేశవులు, డైరెక్టర్లు శ్రీశైలం, సంపత్, జెల్ల రమేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు వస్పుల మానయ్య, జగన్, మెకానిక్ బాబా, శ్రీకాంత్,పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, పులికంటి మైసయ్య, మంగళపల్లి నర్సింహ్మా, ప్రసాద్, ఎస్.ఐ వెంకటేష్, మున్సిపల్ కమీషనర్ వసంత, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అయ్యే విధంగా కృషి చేయాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 23): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో 6 గ్యారంటీల కోసం దరఖాస్తులు చేసుకున్నారని కొన్ని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కానందుకు వాటిని ఆన్‌లైన్ అయ్యే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించాలన్న దృష్ట్య సోమవారం వినతిపత్రం అందించారు. కందుకూరు మండలం నేదునూరులో ప్రజాపాలనలో భాగంగా 1700 మంది ఆరుగ్యారంటీలను దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అందులో 300 మంది వరకు దరఖాస్తులు ఆన్‌లైన్ ఎక్కడం లేదని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి అందించారు. ఈ మేరకు సమస్యలు పరిష్కరించే కృషి చేస్తానని, పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలకోఆర్డినేటర్ ఎండి.అఫ్జల్‌బేగ్,బొర్ర సురేష్, వరికుప్పల బాబు, మిద్దె గణేష్, లక్ష్మయ్య, శివ గౌడ్, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాయలంలో ప్రజావాణికి మంచి స్పందన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 23): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాయలంలో నిర్వహించిన ప్రజావాణికి మంచి స్పందన వచ్చిందని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడానికి ఇబ్బందిగా మారడంతో ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాయంలో ప్రజావాణిలో అన్ని రకాల దరఖాస్తులు ప్రజల నుండి స్వీక రించాలని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు. ప్రజలు నుండి వచ్చిన అన్ని శాఖలు దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారుల ద్వారా త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఆర్డీవో పరిధిలోని ఉన్న ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తు అందించవచ్చని ఆర్డీవో తెలిపారు. సోమవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 7 మండలాల నుండి 13 దరఖాసులు వచ్చాయి. ఆమనగల్లు మండలం నుండి రెవెన్యూ 2, వ్యవసాయం 2 , బాలాపూర్ మండలం రెవెన్యూ 1, కడ్తాల్ రెవెన్యూ 1, కందుకూరు రెవెన్యూ 4, పంచాయతీ రాజ్ 1, మహేశ్వరం రెవెన్యూ 1, తలకొండ పల్లి రెవెన్యూ 1 దరఖాస్తులు వచ్చాయి. సరూర్ నగర్ మండలం నుండి ఎలాంటి దరఖాస్తుల రాలేదు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 23) : అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన షాద్‌నగర్ పట్టణంలో సోమవారం వెలుగు చూసింది. పట్టణంలోని పటేల్ రోడ్‌లో గల మజీద్ పక్కన 48 సంవత్సరాల వయస్సుగల గుర్తు తెలియని వ్యక్తి పడిఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ సుశీల అతను మృతిచెంది ఉండటాన్ని గమనించి ఆచూకీ కోసం ఆరాతీశారు. మృతి చెందిన వ్యక్తి బిక్షాటన చేస్తూ తిరిగేవాడని స్థానికులు పోలీసులకు తెలిపారు. మృతుడి ఒంటిపై లైట్ బ్లూ కలర్ టీషర్ట్, చాక్లెట్ కలర్ ప్యాంటు దరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే 87126633299 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సుశీల తెలిపారు.

# అరుంధతి పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం

● గణితానందం : విద్యార్థుల ప్రతిభకు వేదికగా మారిన అరుంధతి పాఠశాల







కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 23):అరుంధతి పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గణిత ప్రదర్శన నిర్వహించారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు ఈ ప్రదర్శనలో చురుకుగా పాల్గొన్నారు. గణితానికి సంబంధించిన వివిధ ప్రయోగాలు, నమూనాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గణితాన్ని ఎలా సులభంగా నేర్చుకోవచ్చో వివరించారు. మషూద్ మాస్టారు గణితం దాని ఖచ్చితత్వంతో సులభమైన అంశంగా మారుతుందని, దానిని సరైన విధంగా అర్థం చేసుకుంటే ఇతర విషయాలకంటే సులభంగా నేర్చుకోవచ్చుని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ ప్రసన్న ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రను వివరించి, ఆయన గణితానికి చేసిన విశిష్ట సేవలను విద్యార్థులకు వివరించారు.ప్రాథమిక విద్యార్థులు గణిత సంబంధిత పద్యాలు, వినోదాత్మక నాటికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు గణితంపై మరింత ఆసక్తిని పెంచుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

● కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్



ఇందిరమ్మ ఇంటి సర్వేలో పాల్గొన్న శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 23): పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెరువు మందలి తండా (ఏ) లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హత కలిగిన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, స్థానిక నాయకులు టోప్య నాయక్, లోక్య నాయక్, రాజు, రవీందర్, శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో ఎస్ఏపీ ల్యాబ్స్ ఇండియా కోడ్ ఉన్నతి కేంద్రం ప్రారంభం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 23):ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో ఎస్ఏపీ ల్యాబ్స్ ఇండియా కోడ్ ఉన్నతి కేంద్రాన్ని ప్రారంభించారు. సిఎస్ఆర్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సోమవారం టాస్క్ ప్రోగ్రాం మేనేజర్ ప్రదీప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గౌరవ అతిథి ఎడ్యునెట్ ప్రోగ్రాం మేనేజర్ మహమ్మద్ పాషాతో కలిసి ప్రారంభించారు. పరిశ్రమ- విద్యాసంస్థల భాగస్వామ్యాలు నైపుణ్యాల అభివృద్ధికి ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతోందని ఆయన అన్నారు. నగరంలోని 200 కాలేజీల్లో నుండి సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఈ కేంద్రాన్ని స్థాపించడానికి ఎంపికవడం గర్వించదగినది అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ డా, మల్లాది రమాకాంత్ రెడ్డి, టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ నరేష్, ఎడ్యునెట్ ప్లేస్ మెంట్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ లు జానకి రాములు, శివకేశవరెడ్డి, ఆర్ అండ్ డి హెడ్ శశిధర్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొండాపూర్ సర్వే నం 257 ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీవోకు ఫిర్యాదు

● మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 23):కొండాపూర్‌లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆర్డీవోను కోరారు. ఈ మేరకు ఆయనను కలిసి ఫిర్యాదు చేశారు. కొండాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్257లో గల ప్రభుత్వ భూమిని కబ్జా, ఆక్రమణకు పాల్పడి ఇండ్లను నిర్మిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. సదరు భూమిని సమగ్ర సర్వే చేసి ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ కుతాడి రవీందర్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, నాయకులు కొంతం అంజి రెడ్డి, బర్ల దేవేందర్ ముదిరాజ్, చంద్రశేఖర్ గుప్తా తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ వర్సిటీలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయలో క్రిస్మస్ సంభరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణిబీ రిజిస్ట్రార్ డా.ఎల్వీకే రెడ్డి ఇంచార్జ్ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.ఐ.ఆనంద్ పవర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ మతాలపైన విశ్వాసం ఉన్నా లేకున్నా ఇతరుల అభిప్రాయాలను తప్పకుండా గౌరవించాలని పేర్కొన్నారు. మనుషులను మనుషులుగా గౌరవించడం ముఖ్యమని అన్ని మతాలు చెప్పుతాయని ఆ విధంగా ప్రతి ఒక్కరూ మసులుకోవాలని సూచిస్తూ క్రిస్టియన్ ఉద్యోగులందరికే శుభాకాంక్షాలు చెప్పారు . కార్యక్రమంలో డా. రవీంద్రనాథ్ సోలమన్, ప్రొ.జి.మేరీ సునంద, డా. ఉదయిని , దివాకర్, ధర్మ కళ్యాణ్, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పలు వరల్డ్ రికార్డులు సాధించిన కలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా మరో రికార్డు సాధించనుంది

సోమాజిగూడ./మేజర్ న్యూస్ : క్రిస్మస్ సందర్భంగా... ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ బోర్డును తయారు చేసింది. ఈ ఏడాది చెస్ ప్రపంచ రికార్డు ఇండియా సాధించడం స్ఫూర్తిగా తీసుకొని కేకుతో దీనిని తయారు చేశారు. 16 అడుగుల వెడల్పు 16 అడుగుల పొడవు 256 చదరపు అడుగుల విస్తీర్ణంలో దీన్ని తయారు చేశారు. దాదాపు వారం రోజులపాటు కాలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా చెప్పు అక్షయ కులకర్ణి ఆధ్వర్యంలో 25 మంది వారం రోజుల పాటు శ్రమించి దేనిని తయారు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలా కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశం అకాడమీ చైర్మన్ సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. కేక్ తో అతిపెద్ద చెస్ బోర్డు తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలా కిష్టా రెడ్డి అన్నారు. ఇలాంటి రికార్డులు అకాడమీ మరిన్ని సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఏడాది ఓ కొత్త రికార్డు సాధించాలనే ఉద్దేశంతో ఇలాంటి ప్రయోగాలు చేస్తున్నట్లు కళనరీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు. ఇప్పటికే ఐదు వరల్డ్ రికార్డులు సాధించామని ఇది ఆరో రికార్డు అని ఆయన వివరించారు.

# పోచారం మున్సిపాలిటీకి డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ అందజేత



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(డిసెంబర్, 23):పోచారం కు చెందిన బద్దం జగన్మోహన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి తమ పెద్దలైన కీర్తిశేషులు బద్దం రుక్కమ్మ, వెంకటరెడ్డి, బద్దం బుచ్చమ్మ, బుచ్చిరెడ్డి, బద్దం నరసింహారెడ్డి, బద్దం కృష్ణ రెడ్డి జ్ఞాపకార్థంగా పోచారం మున్సిపాలిటీకి డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను అందించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్ రవీందర్ గౌడ్, నాయకులు ఆకిటి బాల్ రెడ్డి, నర్రి కాశయ్య, సామల సందీప్ రెడ్డి, జయసింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రిషిందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, సంపత్ యాదవ్, మీసాల రాజేష్, రామకృష్ణ చారి, శానిటరీ ఇన్స్ పెక్టర్ వాణి పాల్గొన్నారు.